


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 133 శుక్రవారం 16-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు

కర్ణాటక తరహా లైసెన్స్‌డ్

## సర్వేయర్లు

తొలిదశలో 5 వేల మంది నియామకం: పొంగులేటి

హైదరాబాద్, మే 15: రాష్ట్రంలో భూ లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించడానికి వీలుగా గ్రామ స్థాయిలో లైసెన్స్ సర్వేయర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కర్ణాటకలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేయడానికి కార్యచరణ రూపొందిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలిదశలో 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నామని, ఇందుకోసం ఈ నెల 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులకు సర్వే అకాడమీలో 50 రోజుల పాటు



శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కర్ణాటకలో అమలవుతున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానంపై ఇటీవల సర్వే విభాగానికి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు.

# కాళేశ్వరానికి మాస్టర్ ప్లాన్

### ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు.. గోదావరి పుష్కరాల్లో శాశ్వత పనులు

**సరస్వతీ పుష్కరాల్లో సీఎం రేవంత్**

**పుష్కర స్నానమాచరించి ముక్తీశ్వరుడికి పూజలు**

**వైభవంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం**



**భూపాలపల్లి, మే 15 :**
దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరం అభివృద్ధికి ఎంత ఖర్చయినా నిధులు మంజూరు చేస్తామని, వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణీ సంగమం వద్ద గురువారం ప్రారంభమైన సరస్వతీ నదీ పుష్కరాలకు సీఎం హాజరయ్యారు. పుష్కర స్నానమాచరించి, ముక్తీశ్వరస్వామికి అభిషేకం చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధికి వెంటనే మాస్టర్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కాళేశ్వరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడం కోసం మంత్రి శ్రీధర్‌బాబు రూ.100 కోట్లు అడిగారని, రూ.200 కోట్లు అయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, ఇక్కడ గోదావరి పుష్కరాల పనుల్లో భాగంగా ఆలయానికి సంబంధించి శాశ్వత అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. గోదావరి నది ఈ ప్రాంతానికి ఆశీర్వాదం లాంటిదన్నారు.పుష్కరాల్లో స్నానం చేయడం అంటే చేసిన తప్పులు కడుక్కోవడమేనని, తప్పులు చేసినా, చేయకున్నా పుష్కర స్నానం చేసి మంచి తపనతో ముందుకు వెళ్లాలన్నారు. ఒకప్పుడు దేశ ఆర్థిక గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించిన పీవీ నరసింహారావులాగే ప్రస్తుతం తెలంగాణ అభివృద్ధి కోసం పెట్టుబడులు తేవడంలో తనకు చేదోడు వాదోడుగా ఉంటున్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాంతం వ్యక్తి కావడం అదృష్టమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తేవడంలో శ్రీధర్‌బాబు తనకు చేదోడు వాదోడుగా ఉన్నారని చెప్పారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు కూడా మాట్లాడారు. గురువారం సాయంత్రం 4.14 గంటలకు హెలికాప్టర్‌లో కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... నేరుగా ప్రధాన ఘాట్‌కు చేరుకుని 15 అడుగుల సరస్వతీ మాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు. కొత్తగా నిర్మించిన జ్ఞాన సరస్వతీ ఘాట్‌ను ప్రారంభించారు. వీఐపీ ఘాట్‌కు సరస్వతీ ఘాట్‌గా నామకరణం చేశారు. అనంతరం పుష్కర స్నానమాచరించి, సరస్వతీ మాతకు ప్రభుత్వం తరఫున చీర, సారెను సమర్పించారు. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మహాదేవుని దర్శించుకుని, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సరస్వతి నదీ ఒడ్డుకు చేరుకుని మహానదీహారతిలో పాల్గొన్నారు.

**సరస్వతీ పుష్కరాలకు వచ్చిన తొలి సీఎం రేవంత్**

సరస్వతీ నది పుష్కర చరిత్రలో సీఎం పాల్గొనడం ఇదే తొలిసారి. 2013లో ఈ పుష్కరాల కోసం నాటి ప్రభుత్వం కేవలం రూ.14 లక్షలే కేటాయించింది. ప్రస్తుత పుష్కరాల కోసం సీఎం రేవంత్ 37 కోట్లు కేటాయించటంతో పాటు సరస్వతీమాత ఏకశిలా విగ్రహం, పుస్తక ఆకృతి విగ్రహాన్ని గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేశారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్‌లను భారీ హంగులతో నిర్మించారు.

వారాంతంలో చెట్లు నరకడంలో

# ఆంతర్యమేంటి?

**ముందస్తు ప్రణాళికతోనే చేసినట్లు ఉంది**

**కంచ గచ్చిబౌలి భూముల కేసులో మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం**




న్యూఢిల్లీ, మే 15: "వీకెండ్ చూసి (వారాంతంలో) చెట్లు నరకడంలో ఆంతర్యమేంటి? డజను బుల్డోజర్లతో 1000 చెట్లను నరికేశారు. దీనిని ముందస్తు ప్రణాళికతోనే చేసినట్లు ప్రాథమికంగా కనిపిస్తోంది. అక్కడ చెట్ల నరికివేతకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అధికారుల చర్యలను సమర్థించాలని చూడొద్దు" అంటూ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ యూనివర్సిటీ పరిసరాల్లో అడవిని పునరుద్ధరిస్తారో లేదో చెప్పాలని నిలదీసింది. లేకపోతే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహా బాధ్యులైన అధికారులందరూ అక్కడే తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళతారని పునరుద్ఘాటించింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం చెట్లు కొట్టేసిన అంశాన్ని ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించిన విషయం తెలిసిందే. దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలో జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహలతో కూడిన ధర్మాసనం గురువారం మరోసారి విచారించింది. తొలుత.. తెలంగాణ ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు గత ఆదేశాలను అనుసరించి కంచె గచ్చిబౌలిలో పనులన్నీ ఆపేశామని, వైల్డ్ లైఫ్ సంరక్షణ చర్యలు కొనసాగిస్తున్నామని చెప్పారు. సీఈసీ నివేదిక బుధవారం రాత్రే తమకు అందిందని, దానికి బదులిచ్చేందుకు సమయం కావాలని విజ్ఞప్తి చేశారు.

## పకృతి విధ్వంసానికి సీఎందే బాధ్యత: కేటీఆర్



హైదరాబాద్, మే 15: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రకృతి విధ్వంసం, రూ.10 వేల కోట్ల అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై గురువారం విచారణ సందర్భంగా అధికారులపై సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రేవంత్ రెడ్డి మూర?త్వంతో అధికారులు జైలుశిక్ష అనుభవించే పరిస్థితి నెలకొందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రేవంత్‌రెడ్డి తప్పులను ఒప్పుకుని, అక్కడ బుల్డోజర్లతో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలని, లేదంటే ఆయనకూ కోర్టు శిక్షలు తప్పవన్నారు.

### ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం



శ్రీనగర్/ ట్రాల్, మే 15: జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిషేధిత జైషే మహ్మద్ సంస్థకు చెందిన ముగ్గురు కరుడుగట్టిన ఉగ్రవాదులు హతమయ్యారని పోలీసులు తెలిపారు. పుల్వామా జిల్లా అవంతిపొరాలోని ట్రాల్ పట్టణానికి సమీపంలోని నాదిర్ గ్రామంలో ఉగ్రవాదులున్నారని నిఘా వర్గాలకు ఉప్పందింది. దీంతో ఉగ్రవాదులు దాక్కున్న ఆ గ్రామాన్ని భద్రతాదళాలు చుట్టుముట్టి గాలింపు చేపట్టాయి. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో దాక్కున్న ఉగ్రవాదులు భద్రతాబలగాలను చూసిన ఉగ్రవాదులు కాల్పులకు దిగినట్లు డ్రోన్ చిత్రీకరించిన వీడియోలో కనిపిస్తోంది. దీంతో భద్రతాదళాలు ఆత్మరక్షణార్థం జరిపిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. వారిని జైషే మహ్మద్ సంస్థ ఉగ్రవాదులు అసిఫ్ అహ్మద్ షేక్, అమీర్ నజీర్ వనీ, యవార్ అహ్మద్ భట్‌గా గుర్తించిన భద్రతా దళాలు.. ఆ ముగ్గురూ పుల్వామా జిల్లా వాసులేనని తెలిపాయి.

## 19న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం?



హైదరాబాద్, మే 15: రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 19న జరిగే అవకాశం ఉంది. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంపై ఈ భేటీలో చర్చించనున్నారని సమాచారం. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంత మంది అర్హులవుతారు, ఎంతమేర నిధులు అవసరమవుతాయన్న వివరాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంపై కూడా మంత్రిమండలి చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడమా?

### రాజ్యాంగంలోనే అటువంటి నిబంధన లేనప్పుడు తీర్పు ఎలా ఇస్తారు?.. అది ఎలా చెల్లుబాటు?

**200, 201 అధికరణాల కింద గవర్నర్, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదం విషయంలో అధికారాలుంటాయి**

**కాలపరిమితిపై రాజ్యాంగం గడువు విధించలేదు**

**అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎలా విధిస్తుంది?**

**14 ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ఆర్టికల్ 143(1) కింద సుప్రీంకోర్టును వివరణ కోరిన రాష్ట్రపతి**



న్యూఢిల్లీ, మే 15: రాష్ట్రాల బిల్లులు ఆమోదించే విషయంలో గవర్నర్, రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నించారు. శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు గత నెల 8న సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇలాంటి అంశాలపై 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలంటూ గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. ఈ తీర్పును రాష్ట్రపతి ప్రశ్నించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని? అది ఎలా చెల్లుబాటు అవుతుందని ముర్ము అడిగారు. రాజ్యాంగంలోని 143(1) అధికరణం ప్రకారం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించుకొన్న రాష్ట్రపతి ముర్ము.. ఈ మేరకు సుప్రీంకోర్టును వివరణ కోరారు. రాజ్యాంగంలోని 200 అధికరణం కింద బిల్లులకు ఆమోదం తెలపడం, నిలిపి ఉంచడం, రాష్ట్రపతి పరిశీలనకు పంపే ప్రక్రియలో గవర్నర్లకు కొన్ని అధికారాలు ఉంటాయి. అదేసమయంలో ఈ ప్రక్రియకు గడువు కూడా ఏమీ లేదు. అలాగే 201 అధికరణం ప్రకారం రాష్ట్రపతికి కూడా అధికారాలు ఉంటాయి. ఆ అధికరణంలో కూడా గడువు విధించలేదు. ఈ నేపథ్యంలోనే బిల్లుల ఆమోదానికి గవర్నర్, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడంపై ముర్ము 14 ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశంపై స్పందించేందుకు సుప్రీంకోర్టు నూతన సీజేగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**రాష్ట్రపతి సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..**

1. గవర్నర్ వద్దకు బిల్లులు వచ్చినప్పుడు ఆర్టికల్ 200 కింద ఆయనకు ఉండే రాజ్యాంగపరమైన అవకాశాలు ఏంటి?
2. ఆ అవకాశాల విషయంలో మంత్రివర్గం సలహాలకు గవర్నర్ కట్టుబడి ఉండాలా?
3. ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణ మేరకు తీసుకునే నిర్ణయంపై న్యాయ సమీక్ష చేయొచ్చా?
4. ఆర్టికల్ 200 కింద గవర్నర్ తీసుకునే నిర్ణయాలపై న్యాయ పరిశీలన చేయకుండా ఆర్టికల్ 361 ప్రకారం పూర్తిగా నిషేధించవచ్చా?
5. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్లకు అధికారాలు ఉండగా.. రాజ్యాంగపరంగా ఎలాంటి గడువూ విధించకపోయినా.. బిల్లుల ఆమోద ప్రక్రియలో వారికి కోర్టులు గడువులు విధించవచ్చా? ఏ ప్రక్రియను అనుసరించాలనే విషయాన్ని సూచించవచ్చా?
6. ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారాలపై న్యాయ సమీక్ష చేయొచ్చా?
7. రాష్ట్రపతికి కోర్టులు గడువు విధించవచ్చా? ఆర్టికల్ 201 ప్రకారం విచక్షణాధికారాల వినియోగానికి సంబంధించిన ప్రక్రియను సూచించవచ్చా?
8. గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో రాష్ట్రపతి తప్పనిసరిగా ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని తీసుకోవాలా?
9. అధికారికంగా చట్టం అమల్లోకి రాకముందు.. ఆర్టికల్ 200, 201 కింద గవర్నర్, రాష్ట్రపతి తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమేనా?
10. ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్‌కు సంక్రమించిన రాజ్యాంగపరమైన అధికారాలను మార్చడం లేదా నిరాకరించడం న్యాయ వ్యవస్థకు సాధ్యమా?
11. ఆర్టికల్ 200 కింద గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్రంలో చట్టం అమల్లోకి వస్తుందా?

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు సత్కారం

## పద్మశాలి సంఘం తరపున



**తొలి సమయం పెద్ద వంగర మే 15**

తొర్రూరు డివిజన్ పరిధిలో కల పెద్ద వంగర మండలం లోని గు%శీ%ట్ల కుంట గ్రామానికి చెందిన విద్యార్థినులు కొడకండ్ల లలో కల సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ఇంటర్ చదువు తున్నారు,. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితా లలో, ప్రధమ సంవత్సరం ఎంపీసీ విభాగం లో చింత కింది కావ్య 467/470,,, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో చింతకింది స్పందన 992/1000 మార్కులు సాధించారు. వీరిని మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి పెండం రమేష్, పెద్ద వంగర మండలం పద్మ శాలి సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల సంతోష్, విద్యార్థినులను ఘనంగా సత్కరించారు, అదే విదంగా వారి తల్లి తండ్రులను అభినందించారు, ఈ కార్యక్రమం లో పెండం రమేష్ మాట్లాడుతూ పద్మ శాలి కులానికి చెందిన విద్యార్థి ని, విద్యార్థులు చదువులో ముందున్నారు. బాగా చదివి తల్లి తండ్రులకు, గ్రామానికి, మంచి పేరు తేవాలి అన్నారు. రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థుల చదువు గురించి సలహాలు, సహాయ సహకారాలు అందిం చుటకు జిల్లా, మండల సంఘం సభ్యులు సుముఖం ఉన్నారు. ఈకార్యక్రమంలో గంట కుంట గ్రామ అధ్యక్షులు ఎనగందుల స్వామి,చింత కింది, ప్రసాద్, ఆంజనేయులు,ఉప్పలయ్య పాల్గొన్నారు

# సుఖ్ దేవ్ ఆశయాలను నెరవేరుద్దాం

## డాక్టర్ నాగరాజు కందుల

**తొలి సమయం, మహబూబాబాద్ మే 15:** 15 మే 2025న గురువారం భారత స్వాతంత్ర్య సమరయోధులు హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ సభ్యులు ,నౌజవాన్ సభ సభ్యులు సుఖ్ దేవ్ థాపర్ 118 వ జయంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సుఖ్ దేవ్ స్వేచ్ఛ , స్వాతంత్ర్యం , స్వపరిపాలన, అంటరానితనాన్ని నిర్మూలన కోసం భగత్ సింగ్ స్థాపించిన నౌ జవాన్ సభ ద్వారా విప్లవ యోధులను తయారుచేసిన ధైర్యశాలి సుఖ్దేవ్ అని,స్వాతంత్ర్య సమరయోధుల యొక్క జీవిత గాథలు యువకులలో దేశభక్తికి పెంపొందిస్తాయిని, మహనీయుల యొక్క త్యాగ ఫలితంగానే ఈ రోజు మనమందరం ఈపున్య భూమిలో జీవిస్తున్నామని తెలియజేస్తూ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్, కోశాధికారి మైసరోహిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీ వోబ్బిలి శెట్టి రామకృష్ణ, మండల నిఖిల్, ప్రశాంత్, మోహన్, అంబాల రాజశేఖర్, మాస్టర్ రుద్రాన్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

## కొడకండ్ల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి.



**తొలి సమయం కొడకండ్ల మే 15**

కొడకండ్ల మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన మండల సంస్థాగత సన్నాహక సమావేశంలో జనగామ జిల్లా అబ్జార్వర్లు ఎమ్మెల్సీ అంద్దంకి దయాకర్ గారు, లింగయ్య యాదవ్ గారు, పీసీసీ సభ్యులు డా, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కార్యకర్తలే మా బలం. మీరు ఎక్కడ ఉన్నా, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పార్టీ కోసం పనిచేస్తున్నారు. గ్రామాల్లో మీ కృషివల్లనే ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి. పార్టీ విజయానికి మిత్రులు, కార్యకర్తల శ్రమ అమూల్యం. మీకు నా పూర్తి మద్దతు ఉంది, అని పేర్కొన్నారు.. ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ. ప్రతి కార్యకర్త పార్టీకి ఒక ములస్థంభం, పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉంది, మీ బలంతోనే నేడు పార్టీ చైతన్యం సాధిస్తోంది. మండల స్థాయిలో ప్రతి గ్రామానికి నాయకత్వం పెంచాలి. క్రమశిక్షణతో, ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు సాగితే పార్టీ మరింత బలోపేతం అవుతుంది, అని కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.. ఈ సమావేశంలో బ్లాక్, మండల అధ్యక్షులు, పలువురు మండల నాయకులు మాట్లాడారు. కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెల్లడి చేయగా, నాయకత్వం వాటిపై స్పందించి సానుకూలంగా సమాధానాలు ఇచ్చింది. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావం ణంలో ముగిసింది.

ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై,

తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ..

# వివాహ వేడుక లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

తొలిసమయం, ఇల్లందు.మే, 15. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరరావు - లింగమ్మ ల కుమారుడైన సాయి - సుక్కమ్మ ( కొణిజర్ల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన మాదాసు కోటయ్య, నాగమణి ల కుమార్తె) ల కు జరిగిన క్రైస్తవ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా, అనురాగ దాంపత్యంతో జీవించాలని, వివాహం అనే శుభ కార్యక్రమం జీవితంలో ఒక మైలురాయి లాంటిదని, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన సమాచారం మేరకు ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, గత ఏప్రిల్ నెల నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఎంత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, తీవ్ర నష్టం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు



పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ దొడ్ల వెంకన్న ఆవుల నరసింహారావు,బాదావత్ నాగరాజు తొండల ముత్తయ్య అనంతుల శ్రీను, వేముల బుచ్చిబాబు కొమ్మిని అప్పారావు, పల్లె ఉపేందర్ జలగం వెంకటేష్ ఆవుల వెంకన్న, ఆవుల నగేష్, జంపాల ఉపేందర్, మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

## గత మూడు సంవత్సరాలుగా, క్రమం తప్పకుండా

# ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహన్

## జిల్లా జడ్జి చే సన్మానం

**తొలిసమయం, ఇల్లందు.మే, 15.** పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న



చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ ను జిల్లా జడ్జి వసంత్ పాటిల్ గారు ఘనంగా సన్మానించారు ఇటీవల జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలుసుకున్న జిల్లా జడ్జి గారు ప్రత్యేకంగా విశ్వామిత్ర చౌహాన్ ను పిలిపించి శాలువతో సన్మానించారు ఇంత చిన్న వయసులో పర్యావరణం కోసం పాటుపడుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ భావితరాలకే కాకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు ఈ సందర్భంగా చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ జడ్జి గారు ఆశీస్సులు తీసుకున్నారు

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మే 15** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు..సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల జారీపై సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. సూచించారు.. సమయం దొరికినప్పుడల్లా ముఖ్యమంత్రిని మరియు మంత్రులను కలిసే యశస్విని రెడ్డి , నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసి, పాలకుర్తికి మెరుగైన మౌలిక సదుపాయాలు తీసుకురావడంలో వారి కృషి అభినందనీయం అని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు..

# దేవరుప్పుల -కాంగ్రెస్‌లో బగ్గుమన్న వర్గ పోరు

## పాలకుర్తి నియోజకవర్గంలో లో ఏం జరుగుతుంది

## రానున్న ఎలక్షన్లలో కాంగ్రెస్ పైచెయ్య ..? బి ఆర్ ఎస్ దా..!



**తొలి సమయం కొడకండ్ల మే 15**

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం లో గెలిచి కనీసం రెండు సంవ త్సరాలు కూడా పూర్తి కాలేదు దేవరుప్పులలో భగ్గుమన్న కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. దేవరుప్పుల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు సాయి ప్రకాష్ తోటకూరి రమేష్ ను సన్నాహక సమావేశానికి రాకుండా అరెస్టు చేసిన పోలీసులు సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు నన్ను ఎందుకు ఆపుతున్నారని పోలీసులతో వాగ్దేవి వాదానికి దిగిన దేవరుప్పుల మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అనుచరులు

# బీభత్సం సృష్టించిన గాలివాన

**తొలి సమయం దంతాలపల్లి మే 15**



దంతాలపల్లి లో కురిసిన అకాల వర్షానికి తొర్రూరు వెళ్ళు రోడ్డులో చెట్లు విరిగి రోడ్డుపై పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పండ్ల మార్కెట్ దగ్గర రోడ్డు పక్కనే నిలిచి ఉన్న ట్రాక్టర్ పై చెట్లు విరిగిపడ్డాయి. విపరీతమైన గాలివానతో బీభత్సం సృష్టించింది.

# ఇల్లందు మండలం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సుభాష్ నగర్ హై స్కూల్ పీజీ హెచ్ఎం ఉమాశంకర్

**తొలిసమయం, ఇల్లందు.మే,15.**



ఇల్లందు మండలం బాధ్యతలు చేపట్టిన సుభాష్ నగర్ హై స్కూల్ పి జి హెచ్ ఎం ఉమా శంకర్ గారికి స్వాగతం పలుకుతున్న టీపీటీఫ్ ఇల్లందు మండల సీనియర్ నాయకులు పి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ (మాజీ) జిల్లా కౌన్సిలర్ సిహెచ్ రమేష్, టి వి ఆర్ ఎన్ స్వామి, (మాజీ) మండల అధ్యక్షులు బి వెంకట్రాం ,జిల్లా కౌన్సిలర్ బి శివ,ఆనంద్,రవి ,శేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఏడు గ్రామ పంచాయల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**తొలిసమయం, ఇల్లందు.మే, 15.**



క్రికెట్ టోర్నమెంట్ ఏడు గ్రామపంచాయతీల స్థాయి, బోడు లో క్రీడలు నిర్వహించడం జరిగినది. దీనికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన బోడు ఎస్సై శ్రీకాంత్ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, గ్రామాల మధ్య, క్రీడాకారులలో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు, అనంతరం బహుమతులను ప్రదానం చేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు పూజారి వెంకట్,మరియు బోడు, కొప్పురాయి టిఆర్ఎస్ పార్టీ గ్రామపంచాయతీ నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడా అభిమానులు ఇంకా తదితరులు పాల్గొన్నారు. ఈ క్రీడా కార్యక్రమాలు పోతుగంటి వీరభద్రం, సిలివేరు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ఇల్లందుకు విచ్చేసిన భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఎనుముల రాకేష్ రెడ్డి



**తొలిసమయం, ఇల్లందు.మే, 15.**
భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ స్వగృహానికి విచ్చేసి తేనేటి విందును స్వీకరించడం జరిగింది. అనంతరం దిండిగల రాజేందర్ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఇల్లందు మండల యువజన నాయకులు భూక్యా సురేష్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని, బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్రావు,ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ భావ్ సింగ్ నాయక్, 6వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, ఇల్లందు మహమ్మద్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసానిహరిప్రసాద్ యాదవ్, కడంగంచి వీరస్వామి, నరాపాక వసంతరావు, ఎస్.కె చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, నెమలి నిఖిల్,రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్ వైకుంఠం, కామేపల్లి మండల నాయకులు మూడు ప్రసాద్, పుచ్చకాయలుఉపేందర్,తదితరులు పాల్గొన్నారు...

# కార్యకర్తలే పార్టీకి బలం

### జిల్లా పిసిసి పరిశీలకులు కుచన రవళిరెడ్డి - కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో సల్మాన్

**తొలిసమయం కొత్తగూడ మే 15**
కష్టాల్లో కాంగ్రెస్ వెన్నంటి నడిచిన కార్యకర్తలే పార్టీకి బలం అని మహబూబాబాద్ జిల్లా పిసిసి పరిశీలకులు కుచన రవళిరెడ్డి అన్నారు.గురువారం పిసిసి పరిశీలకులు రవళిరెడ్డితో కలిసి కొత్తగూడ, గంగారం మండలాల్లో కార్యకర్తలు,నాయకులతో సమావేశమయ్యారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎంపికలకు సంబంధించిన ఆశావాహుల దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కుచన రవళి రెడ్డి మాట్లాడుతూ..కష్టాల్లో కాంగ్రెస్ వెన్నంటి నడిచిన కార్యకర్తలే పార్టీకి బలం అంటూ పార్టీని నమ్ముకొని పని చేసిన నాయకులకు కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుం దన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఏ విధంగా కష్టపడ్డారో, అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేసి 100 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు ,బానోత్ రూప్సింగ్,మొగిలి, చల్లా నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, లావణ్య వెంకన్న, మల్లెల రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో సల్మాన్.**
కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సల్మాన్ పాషా కు అవకాశం కల్పించాలని కోరుతూ నేడు మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ సంస్థాగత కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అయిన రవళి రెడ్డి లకు సల్మాన్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు.సల్మాన్ 2004 నుండి 2008 వరకు ఉమ్మడి కొత్తగూడ మండలానికి ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా పనిచేసినట్లు, 2009 నుండి 2012 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎన్నికైనట్లు ,మరియు 2014 నుండి 2016 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడిగా పని చేసి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినట్లుగా మారిన రాజకీయ



పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీలో క్రియాశీలం గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీ కి విదేయుడిగా ఉంటూఒక జర్నలిస్ట్ యూనియన్ కు అధ్యక్షుడిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు...ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని,అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీ కి కట్టుబడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీకి కట్టుబడి ఉంటా

### పెనుక పురుషోత్తం- గంగారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో పెనుక పురుషోత్తం



**తొలిసమయం కొత్తగూడ మే 15**
కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో గంగారం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెనుక పురుషోత్తం కు అవకాశం కల్పించాలని కోరుతూ నేడు మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ సంస్థాగత కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అయిన రవళి రెడ్డి లకు పెనుక పురుషోత్తం నామినేషన్ పత్రాన్ని అందజేశారు పెనుక పురుషోత్తం 2008 నుండి 2010వరకు పూనుగొండ్ల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గా 2010 నుండి 2013 గ్రామ కమిటీ అధ్యక్షులుగా, మరియు ఉమ్మడి కొత్తగూడ మండలానికి నెంబర్ గా , 2013 నుండి 2014 వరకు వరంగల్ ఉమ్మడి యూత్ కాంగ్రెస్ నెంబర్ గా, ,మరియు 2014 నుండి 2019 వరకు ఎస్టి సెల్ అధ్యక్షులు మరియు ఎన్ ఎస్ యూ అధ్యక్షులుగా 2019 నుండి గంగారం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేసి నియోజకవరం కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినట్లు గా మారిన రాజకీయ పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీ లో క్రియాశీలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు పార్టీ కి విదేయుడిగా ఉంటూ ప్రస్తుతం గంగారం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీ కి కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ బూత్ కన్వీనర్ భాను ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది

**తొలి సమయం వరంగల్ మే 15**
47వ డివిజన్ కాంగ్రెస్ బూత్ కన్వీనర్ భానుచందర్ బైక్ మీద వస్తుండగా స్కిడ్ డై పడడం జరిగింది ఎంజీఎం లో అడ్మిట్ చేశారు ఇట్టి విషయం తెలుసుకున్న 47 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎంజీఎం హాస్పిటల్ కు వెళ్లి అక్కడ ఉన్న డాక్టర్ ని కలిసి భానుచందర్ ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి విషయము పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డికి భాను ఆరోగ్య పరిస్థితి చెప్పడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే ఎంజీమ్ సూపరెంట్ కి మరుగైన వైద్యం ఇవ్వాలనిచెప్పడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మైసరపు సీరిల్ లారెన్స్ ఇప్ప శ్రీకాంత్ దొంగల కుమారస్వామి కొమరవెల్లి రమేష్ బర్ల రాజ్ కుమార్ దార్ల రాజ్ కుమార్ భద్రయ్య తదితరులు ఎంజీఎం కు వెళ్లి కలవడం జరిగింది.



# నగరంలో ప్రతి కాలానికి రోడ్డు వేసే బాధ్యత నాది

### ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తా

### 10వ డివిజన్ లో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, %+ఔవీజ% కమీషనర్.



**తొలి సమయం వరంగల్ మే 15**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రత్యేకంగా అభివృద్ధి చేపడుతానని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం రోజున 10వ డివిజన్ కాపువాడా పి టి సీ పాఠశాల ఆవరణలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 25 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి అశ్విని తనాజీ వాకాడే గారితో కలిసి చేశారు.ఈ సందర్భంగా కాలానిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. శితిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చి వేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి బస్తీ/కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, సైడ్ డ్రైన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ప్రజలు కూడా అధికారులకు సహకరి చగలరని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ నాసిమ్ జాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, నాయకులు మామిడిశెట్టి సతీష్, పల్లం రమేష్, బొంత రామకృష్ణ మరియు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజీనాల శ్రీహరి ముఖ్యఅతిథిగా



**తొలి సమయం వరంగల్ మే 15**
గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి
ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వరంగల్ చౌరస్తాలో స్నేహ గ్రాండ్ లగ్జరీ రూమ్స్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్నరు. రాజనాల శ్రీహరికి స్నేహ గ్రాండ్ లగ్జరీ రూమ్స్ యజమాని బొకేతో స్వాగతించారు మరియు తన చేతులు మీదుగా గ్రాండ్ లగ్జరీ రూమ్స్ ను రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు. స్నేహ గ్రాండ్ లగ్జరీ రూమ్స్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ఖబర్దార్ జగ్గారెడ్డి

**తొలి సమయం వరంగల్ మే 15**



ఈటల రాజేందర్ మీద మరి ఒకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం, జగ్గారెడ్డి నిన్ను బయట తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికులు. అందాల పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం పేద ప్రజల పొట్టగొడుతూ వారి చిరు వ్యాపార సముదాయాలను కూల్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతాం – ఎర్రబెల్లి ప్రదీప్ రావు.నేడు ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈటల రాజేందర్ అనే వ్యక్తి ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా నిలిచాడు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ యొక్క ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి అనేటోడు పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు, జగ్గారెడ్డి నీకు ఏమైనా బుద్ధి ఉందా %ూజజ% పదవి కోసం రేవంత్ రెడ్డి ని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా,అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి మీద చేస్తే నిన్ను బయట కూడా తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికులు.. ఖబర్దార్ జగ్గారెడ్డిదేశమంతా యుద్ధ వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి మణులకు కోసం ఏర్పాట్లు చేస్తున్నది, కానీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేస్తూ వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేస్తున్నది ఈ కాంగ్రెస్ పార్టీ,వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదు, మరియు స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఏ మంత్రం చలనం లేకుండా నియోజకవర్గంలో పట్టించుకోకుండా మంత్రి పదవిని, పోలీస్ బలగాలని ఉపయోగించుకుంటూ వారి సొంత పనులకు వాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు గారు,ఆరూరి రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్, మంద ఐలయ్య, నరహరి వేణుగోపాల్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి,కాలి ప్రసాద్ , కుసుమ సతీష్ , వన్నాల వెంకటరమణ , రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతి రెడ్డి, అల్లం నాగరాజు, తాబేటి వెంకట్ గౌడ్ తదితర బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివశక్తి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మంత్రి కుండా సురేఖ



**తొలి సమయం వరంగల్ మే 15**
వరంగల్ ఉర్సు గుట్ట సమీపం లోని నాని గార్డెన్స్ లో ఓరుగల్లు శివ శక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చౌదరి బిరుదాంకిత కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర దేవాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ...ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ట్రాన్స్ జెండర్ల సంఘం అధ్యక్షురాలు లైలా, శివ సత్తులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పల్కిన మంత్రి సురేఖ



**తొలి సమయం వరంగల్ మే 15**

సరస్వతీ పుష్కరాలుజయశంకర్ భూపాలపల్లి జిల్లాతెలంగాణ దక్షిణ కాశి కాళేశ్వరంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు మే 15-26 వరకు పవిత్ర సరస్వతీ పుష్కరాలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, లతో కలిసి త్రివేణి సంగమంకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,దేవదయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ రాహుల్ శర్మ తదితరులు.

## ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఉపాధ్యాయుల శిక్షణ శిబిరానికి హాజరైన మంత్రి**




**తొలి సమయం వరంగల్ మే 15.**

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు.గురువారం వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షత కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మంత్రి శ్రీమతి కొండ సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్యసారదాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ అన్నిటికన్నా గొప్పదానం విద్యాదానం అని, సమాజంలో ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉందని ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విద్యార్థులను ప్రభావితం చేస్తాయన్నారు. విద్యార్థులకు వారి స్థాయికి అనుగుణంగా వారిలో ఆసక్తిని పెంపొందించే విధంగా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. శిక్షణలు నేర్చుకున్న నైపుణ్యాలను తరగతి గదిలో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడానికి దోహదపడేలా చూడాలన్నారు. విద్యాబోధనే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థుల నైపుణ్యాలను వేలికి తీసి వారిని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ క్రీడాకాలుగా తయారు చేయాలన్నారు.తమ ప్రభుత్వం మాత్రం విద్య వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు చేపడుతోందని అన్నారు. విద్యార్థుల వసతి గృహాల డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల పెంచిందని అన్నారు.కుల మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగా ఉర్స్ కరిమాబాద్ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైద్రాబాద్ లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్ష ఇస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులకుబోధించేపద్ధతులను మెరుచుకు పరుచుకోవాలని నూతన గీతికతలను ఉపయోగించి విద్యార్థుల అవసరాల కనుగుణంగా బోధన పద్ధతులను మార్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల పురోగతిని అంచనా వేసి వారిలో నైపుణ్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు సెంటర్ ఇన్చార్జ్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంఖుస్థాపన

## రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ



**తొలి సమయం వరంగల్ మే 15.**

వరంగల్ పట్టణంలోని కృష్ణ కాలనీ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లతో కలసిగురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుమారు ఏడు దశాబ్దాల క్రితం బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ మహిళా కళాశాలగా మంచి గుర్తింపు ఉన్న కృష్ణ కాలేజీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ ముందుకు వచ్చి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద సుమారు 5 కోట్ల రూపాయలతో మూడు అంతస్తుల్లో 15 తరగతి గతులతో పాటు 60 టాయిలెట్లను నిర్మిస్తున్నందుకు వారిని మంత్రి అభినందించారు. దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలను సుమారు కోటిన్నర రూపాయల వ్యయంతో సీఎస్ ఆర్ క్రింద ప్రభుత్వ పాఠశాల నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల భవనానికి అవసరమగు మరమ్మత్తుల కొరకు తన నిధులు కేటాయిస్తానని, అందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వరంగల్ ను రెండవ రాజధానిగా చేయుటకు గాను కృత నిశ్చయంతో ముందుకెళుతున్నట్టు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో శాశ్వతంగా డ్రైన్ నిర్మాణం చేపడతామని నగర మేయర్ ప్రకటించడం పట్ల మంత్రి అభినందించారు. భవిష్యత్తులో కృష్ణా కళాశాల వరద నీటి ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ క్రింద నుండి డ్రైన్ నిర్మాణానికి డి పి ఆర్ సిద్ధం చేయాలని, రైల్వే అధికారులతో సంప్రదించి పరిష్కారం చేస్తామని మంత్రి తెలిపారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ.... కృష్ణా కాలనీ కళాశాల పునర్ వైభవానికి కృషి చేస్తున్న మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జీ డబ్ల్యూ ఏం సి తరపున డ్రైన్ నిర్మానణానికి సహకారం అందిస్తామని,తాను కూడా 1982 ఇక్కడే ఇంటర్ చదువుకోన్నానని గుర్తు చేసిన మేయర్గతం లో ఆడపిల్లల చదువుకు ఇదే కళాశాల దిక్సూచిగా ఉండేదని సైన్స్ విద్యార్థులకు చక్కని ల్యాబ్ సౌకర్యం ఈ కళాశాల సొంతం అని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మంత్రి శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక చొరవ చూపి అరవిందో ఫార్మా వారితో పలుమార్లు సంప్రదించడం వల్ల ఈరోజు సిఎస్ఆర్ కింద ఐదు కోట్ల రూపాయల తో కళాశాల భవనం నిర్మించడం సాధ్యమైందని అన్నారు.ఇతర కార్పొరేట్ సంస్థలతో సంప్రదించి త్వరలో ప్రభుత్వ పాఠశాలను కూడా సిఎస్ఆర్ క్రింద పునర్నిర్మానం చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా షిఫ్టులవారీగా తరగతుల నిర్వహణకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోనున్నట్లు తెలిపారు. కళాశాల భవన నిర్మాణాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అరబిందో ఫార్మా ప్రతినిధులను ను కలెక్టర్ కోరారు.అనంతరం పదవ తరగతిలో రాష్ట్రంలో ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థిని మంత్రి, మేయర్, కలెక్టర్లు సన్మానించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు చింతాకుల అనిల్ కుమార్ కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి సురేష్ జోషి, అరబిందో ఫార్మా డైరెక్టర్ సదానంద రెడ్డి, జిల్లావిద్యాధికారి జ్ఞానేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్,కళాశాల ప్రిన్సిపల్ శరధృతి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తీసుకొచ్చిన వక్సవర్ణ చట్టం వ్యతిరేకంగా

## ఈనెల 18 వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**తొలి సమయం వరంగల్ మే 15**

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆపడం అత్యవసరం వక్ఫ్ సవరణ చట్టం మెండ్మెంట్ యాక్ట్ ని వ్యతిరేకిస్తూ ఈనెల 18వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు జరగబోయే భారీ బహిరంగ సభను ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ వరంగల్ లో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ప్రెసిడెంట్ మౌలానా ఖలీద్ సైపుల్లా రహేమాని ఆధ్వర్యంలో జరగనున్న సభను విజయవంతం చేయాలని కోరుతూ మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ మైనారిటీ నాయకులు మౌలానా మహమ్మద్ మునవ్వర్,మైనార్టీ లీడర్ మొహమ్మద్ రియాజ్,వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన నిర్వహించాలి అని కోరారు.అందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ నిరసనలో ఇతర రాజకీయ పార్టీలు, మౌలానాలు, ముస్లిం నాయకులు పాల్గొంటారు.వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడుతూ,వక్ఫ్ ఆస్తులు అల్లాహ్‌కు చెందినవని, వాటిని అమ్మలేరు లేదా ఎవరికైనా అప్పగించలేరు అని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటులో ఆమోదించినప్పటికీ, దీన్ని వెనక్కి తీసుకునే వరకు చట్టపరమైన పరిమితుల తో ఉండే నిరసనలు కొనసాగుతాయని తెలిపారు.దేశం నలుమూలలా వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా గళ మెత్తుతున్నారని చెప్పారు. ముస్లింలు ఇప్పుడు మేలుకోకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత కఠినంగా మారుతాయని హెచ్చరించారు. వక్ఫ్ ఆస్తులపై అల్లాహ్ తప్ప మరెవరికీ హక్కు ఉండదని,ఇవి శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయని తెలిపారు. మసీదులు, సమాధులు, ఖాన్కాలు అన్నీ వక్ఫ్ పరిధిలో ఉంటాయని, ఈ బిల్లుతో ప్రభుత్వం వాటిని అమ్మే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ముస్లిం పర్సనల్ లా బోర్డు,తెలంగాణ మౌలానాల సూచనల మేరకు చట్టపరంగా ముందుకెళ్లాలని ప్రజలకు సూచిం చారు. ఉద్దేశపూర్వకంగా, చట్టబద్ధంగా, తెలివిగా పోరాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,వివిధ పార్టీ నాయకులు, ఇండియన్ నేషనల్ మూమెంట్ సభ్యులు మరియు తదితరులు పాల్గొంటారు అని తెలుపడం జరిగింది.

## వర్షాకాలానికి ముందే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ మే 15**

హనుమకొండ: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా వర్షాలు పడక ముందే పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పుడు వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి, ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఇదే మండలంలోని వీర నారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్సు ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టని ఇండ్లను ఎప్పటినుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# సీఈ రమణారెడ్డికి సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్!

**- ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి సీరియస్ సమీక్ష - కాళేశ్వరం తరహాలో చేస్తే సహించేది లేదని హెచ్చరిక**

**- అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు - రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి,**

**- నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష**



**హైద్రాబాద్ మే 15** బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ (సీఈ) రమణారెడ్డికి సీఎం తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. "అక్కడ (గతంలో పనిచేసిన చోట) చేసినట్లు ఇక్కడ కూడా చేస్తే కేసు పెట్టి లోపల వేయిస్తా" అంటూ సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. రమణారెడ్డి గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా బాధ్యతలు నిర్వర్తించిన నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూసేకరణ, పునరావాస ప్యాకేజీ (ఆర్ అండ్ ఆర్) సమస్యలు పూర్తిగా పరిష్కారమై, పంపుహౌస్‌ల పనులు ప్రారంభమైన తర్వాతే పైపులకు సంబంధించిన బిల్లులు సమర్పించాలని మహబూబ్‌నగర్ సీఈకి ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది.

గతంలో జరిగిన పొరపాట్లను ప్రస్తావిస్తూ, అలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నమోదు చేసిన కేసుల్లో సంబంధం ఉన్న వారిపై చర్యలు కచ్చితంగా ఉంటాయని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అయితే, ఈ కేసులతో ఎలాంటి సంబంధం లేని అధికారులు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ప్రాజెక్టుల నిర్మాణంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఒకటి రెండుసార్లు సరిచూసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన పొరపాట్ల వల్ల విజిలెన్స్ కేసులు నమోదవుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో అలాంటివి జరగకుండా బాధ్యతగా పనిచేయాలని అధికారులకు ఉద్బోధించినట్లు సమాచారం. సమావేశంలో ఒప్పంద సేవల ఉద్యోగుల వేతనాల అంశాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, అవసరం ఉన్నంత వరకే కాంట్రాక్టు సిబ్బందిని నియమించుకోవాలని, దీనిపై ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ప్రతిపాదనలు అందిన తర్వాత పరిశీలిస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల (ఓ అండ్ ఎం) కోసం పెండింగ్‌లో ఉన్న బిల్లులకు నెలకు రూ.50 కోట్లు, నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ. 75 కోట్ల వరకు కేటాయింపులు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. శిక్షణ సంస్థ వాలంతరికి రూ.10 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాల మేరకు చేపట్టాల్సిన పనులకు రూ.10 కోట్లు, దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తికి రూ.2 వేల కోట్లు అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిసింది.

# రాహుల్‌పై చర్యలకు రంగం సిద్ధం..



**న్యూఢిల్లీ మే 15 :** ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై చర్యలకు రంగం సిద్ధమైందని ప్రభుత్వ ఉన్నతాధికారులు వెల్లడించారు. తమ ఆదేశాలను ధిక్కరించిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. గురువారం దర్భంగాలో జిల్లా ఉన్నతాధికారులు విలేకర్లతో మాట్లాడుతూ.. దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్ వద్ద విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమానికి నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీకి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. స్థానిక టౌన్ హాల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్వాహకులకు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం అంబేద్కర్ హాస్టల్ వద్దే విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకొనేందుక పోలీసు సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ఆ క్రమంలో అంబేద్కర్ హాస్టల్ వద్దకు రాహుల్ గాంధీ వస్తున్న క్రమంలో ఆయన్ని యూనివర్సిటీ గేట్ వద్ద పోలీసులు ఆపే ప్రయత్నం చేశారన్నారు. పోలీసుల ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయని చెప్పారు. దీంతో యూనివర్సిటీ గేట్ తెరవక తప్పలేదన్నారు. అనంతరం ఖాన్‌కా చౌక్ వద్దకు రాహుల్ చేరుకుని.. అక్కడి నుంచి అంబేద్కర్ హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు కాలినడకన ఆయన చేరుకున్నారని తెలిపారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారని చెప్పారు. మీతో మాట్లాడటానికి, మీరు చెప్పింది వినేందుకు తాను ఢిల్లీ నుంచి వచ్చానని విద్యార్థులకు రాహుల్ గాంధీ వివరించారు. కానీ అధికారులు తానను ఆపేందుకు అడుగడుగునా అడ్డం పడ్డారన్నారు. అలాగే బ్యారీకేడ్స్‌ను రహదారులకు అడ్డంగా పెట్టారని చెప్పారు. కానీ తాను మరో మార్గం ద్వారా ఇక్కడికి చేరుకున్నారన్నారు. అంతేకాదు.. తనను ఎవరు ఆపలేరన్నారు. ఎందుకంటే తన వెనుక మీ బలం ఉందని చెప్పారు. దీంతో ప్రపంచంలో ఏ శక్తి తనను ఆపలేదని తెలిపారు. అలాగే బిహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వంతోపాటు ప్రధాని మోదీలపై ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అదే విధంగా కులగణన నిర్వహించేందుకు పార్లమెంట్ సాక్షిగా ఒప్పుకోని ప్రధాని మోదీ.. తన ఒత్తిడి కారణంగా ఈ గణనను నిర్వహించేందుకు సానుకూలంగా స్పందించారని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం.. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, కులగణనతోపాటు నిరుపేదలకు వ్యతిరేకంగా పని చేస్తుందని మండిపడ్డారు. ఈ మోదీ ప్రభుత్వం కేవలం అదానీ, అంబానీ సంస్థలకు అనుగుణంగా మాత్రమే పని చేస్తుందంటూ రాహుల్ గాంధీ ఆరోపించారు. మరోవైపు అంబేద్కర్ హాస్టల్ వద్ద రాహుల్ గాంధీని ప్రసంగించేందుకు అనుమతించక పోవడంపై బిహార్‌లోని కాంగ్రెస్ పార్టీ వర్గాలు ప్రభుత్వంపై నిప్పులు చెరిగాయి. అదీకాక.. హాస్టళ్లలో పరిస్థితు ప్రస్తుతం ఎలా ఉన్నాయో తనకు తెలుసునన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పరిస్థితులు మారుస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు.

## పుల్వామాలో భద్రతా బలగాలతో జరిగిన

# ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం

**లొంగిపోవాలని అమ్మ, సోదరి కన్నీటితో చెప్పినా వినలేదు.. కాసేపటికే ఆర్మీ చేతిలో హతం!**



**జమ్ముకశ్మీర్:** జమ్ముకశ్మీర్‌లో భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఘటన గురువారం ఉదయం పుల్వామా జిల్లాలోని త్రాల్ ప్రాంతానికి చెందిన నాదిర్ గ్రామంలో చోటుచేసుకుంది. మరణించిన ఉగ్రవాదుల్లో ఒకడైన ఆమిర్ నజీర్ వని, ఎన్‌కౌంటర్‌కు కొద్దిసేపటి ముందు తన తల్లితో వీడియో కాల్‌లో మాట్లాడిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. లొంగిపోవాలంటూ కన్నతల్లి చేసిన కన్నీటి విన్నపాలను అతడు పెడచెవిన పెట్టినట్లు ఆ వీడియో ద్వారా స్పష్టమవుతోంది. వివరాల్లోకి వెళితే, నాదిర్ గ్రామంలోని ఒక ఇంట్లో ముగ్గురు ఉగ్రవాదులు తలదాచుకున్నారన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. లొంగిపోవాల్సిందిగా సైన్యం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా, ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిని జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఆమిర్ నజీర్ వని, ఆసిఫ్ అహ్మద్ షేక్, యావర్ అహ్మద్ భట్‌గా అధికారులు గుర్తించారు. ఎన్‌కౌంటర్‌కు ముందు, ఆమిర్ నజీర్ వని తన తల్లి, సోదరితో వీడియో కాల్‌లో మాట్లాడాడు. సైన్యం ఎదుట లొంగిపోవాలని వారిద్దరూ అతడిని పదేపదే వేడుకున్నారు. అయితే, "సైన్యాన్ని ముందుకు రానివ్వండి, వారి సంగతి నేను చూసుకుంటా" అంటూ అతడు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. తల్లి ఎంతగా ప్రాధేయపడినా అతడు వారి మాటలను లెక్కచేయలేదు. ఇదే సంభాషణలో, తోటి ఉగ్రవాది ఆసిఫ్ అహ్మద్ షేక్ సోదరి కూడా తన సోదరుడి గురించి ఆరా తీయగా, అతడు తన వద్దే ఉన్నాడని వని చెప్పాడు. ఈ సంభాషణ ముగిసిన కొద్దిసేపటికే ఎన్‌కౌంటర్ జరిగి, ముగ్గురూ మృతి చెందారు.

## ఎమ్మెల్యే అధ్యక్షతన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి సంస్థాగత ఎన్నికల సమావేశం




**తొలి సమయం వరంగల్ మే 15**

జనగామ జిల్లా ఘన్పూర్ నియోజకవర్గం స్థాయి సంస్థాగత ఎన్నికల సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన రఘునాథ్ పల్లి మండలం, నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించగాఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనగాం జిల్లా పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు లింగం యాదవ్, వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర గ్రంధాలయ ఛైర్మన్ రియాజ్ అహ్మద్, హనుమకొండ జిల్లా పిసిసి పరిశీలకులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి మరియు మక్సుద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ టీపీసీసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన చేపట్టడం జరిగిందని అన్నారు.క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నూతన అధ్యక్ష మరియు కమిటీల ఎంపిక పై కసరత్తు ముమ్మరంగా జరుగుతోందని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ తరుణం ఉపయోగకరంగా ఉండబోతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలను అందించారని ప్రజలకు పార్టీకి వారధులుగా నిలిచిన వారికి ఈ కార్యక్రమం ద్వారా నూతన ఒరవడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 25 యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష

**పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




తొలి సమయం వరంగల్ మే 15

హనుమకొండ: యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్-2025 నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మే 25న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను 4141 మంది అభ్యర్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు. మొదటి సెషన్ పరీక్ష మే 25న ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోని కి అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డులలో ఏదైన ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు.

పరీక్ష కేంద్రానికి అడ్మిట్ కార్డు తో పాటు పెన్ను, పెన్సిల్లు వెంట తెచ్చుకోవాలన్నారు చేతి గడియారాలు కూడా అనుమతించబడవని అన్నారు. యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షలు ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుండి పరీక్ష పూర్తయ్యే వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తను అందుబాటులో ఉంచి అవసరార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. యూపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజున ఆర్టీసీ బస్సులు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీఈఓ వాసంతి, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ మధుసూదన్ రావు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.